(3)

**LJ/804**

# 2009
# TELUGU

Series వర్గము **B**

*Time : 150 Minutes*
*సమయము : 150 నిమిషములు*

*Max. Marks : 300*
*మొత్తం మార్కులు : 300*

**INSTRUCTIONS (నిర్దేశములు)**

1. ప్రశ్న పత్రములో అన్ని ప్రశ్నలు ముద్రింపబడినవో లేవో చూచుకొనవలెను. ప్రశ్న పత్రములో గాని, సమాధాన పత్రములో గాని ఏదైనా లోపమున్నచో దాని స్థానములో వేరొకదానిని వెంటనే తీసుకొనవలెను.

2. ప్రశ్న పత్రములో **150** ప్రశ్నలున్నవి. ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కులు కేటాయించబడినది.

3. ప్రశ్న పత్రము నాలుగు వర్గములలో (Series) అనగా [A] [B] [C] [D] వర్గములలో ముద్రించబడినది. ఈ వర్గములను [A] గాని [B] గాని [C] గాని [D] గాని ప్రశ్న పత్రము యొక్క కవరు పేజీ కుడివైపు మూలలో ముద్రించబడినది. మీకిచ్చిన ప్రశ్న పత్రము యొక్క వర్గము (Series) [A] గాని [B] గాని [C] గాని [D] గాని సమాధాన పత్రము రెండవ వైపు పార్ట్ C నందు అందుకోసము కేటాయించబడిన వృత్తమును హెచ్.బి. పెన్సిల్‌తో నల్లగా రుద్ది నింపవలెను.

   Example to fill up the Booklet Series

   If your Test Booklet Series is **A**, please fill as shown below :

   ● Ⓑ Ⓒ Ⓓ

   *మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును* ***(Series)*** *సమాధాన పత్రము వెనుకవైపున పార్ట్* ***C*** *లో గుర్తించకపోయినా లేక గుర్తించిన వర్గము ప్రశ్నపత్ర వర్గము ఖచ్చితముగా తెలుసుకొనుటకు వివాదమునకు దారి తీసేదిగా ఉన్నా అటువంటి అన్ని సందర్భములలో, మీకు ఎటువంటి నోటీసు జారీ చేయకుండానే సమాధాన పత్రము పరిశీలింపబడదు* ***(invalidated).*** *దీనిని గురించి ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.*


4. ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానములు ఇవ్వబడినవి. అందులో సరియగు జవాబు ఎన్నుకొని సమాధాన పత్రములో ప్రశ్నకు కేటాయించబడిన వృత్తమును నల్లగా రుద్ది నింపవలెను. ఒక దానికన్నా ఎక్కువ వృత్తములను నింపినచో, ఆ సమాధానము పరిశీలింపబడదు. వృత్తమును పూర్తిగా నల్లగా రుద్ది నింపుటకు హెచ్.బి. పెన్సిల్‌ను వాడవలెను. అనవసరపు గుర్తులు పెట్టరాదు.

   *ఉదా :* ప్రశ్నయొక్క క్రమసంఖ్య **1** కి జవాబు (2) అయినప్పుడు దానిని ఈ క్రింది విధముగా గుర్తించవలెను :


   | | | | | |
   |---|---|---|---|---|
   | **1** | ① | ● | ③ | ④ |

5. హాల్ టికెట్‌లో ఇవ్వబడిన ఈ పేపరు యొక్క కోడ్ నంబరును మరియు మీ రోల్ నంబరు సమాధాన పత్రము యొక్క రెండవవైపున పార్ట్ A నందు హెచ్.బి. పెన్సిల్‌తో సరియైన వృత్తములలో నల్లగా రుద్ది గుర్తించవలెను. అసంబద్ధముగా చేసినా లేక ఎన్కోడింగ్ చేయకపోయినా సమాధాన పత్రము *పరిశీలింపబడదు*.

**Paper Code**



**Roll No.**



6. సమాధాన పత్రములో కేటాయించిన స్థలములో పర్యవేక్షకుని (Invigilator) యొక్క సంతకమును పొందవలెను. సదరు పర్యవేక్షకుని సంతకము సమాధాన పత్రములో లేకపోయినచో అది పరిశీలింపబడదు.

7. ఏదైనా వ్రాసిన సమాధానమును మార్చుకొనవలెనన్న, ఇంతకు ముందు నింపిన వృత్తము (Circle)ను పూర్తిగా రబ్బరుతో చెరిపివేసి హెచ్.బి. పెన్సిల్‌తో క్రొత్తగా గుర్తించవలెను.

8. అభ్యర్థి 'చిత్తుపని' (Rough Work) ని గాని మరేదైనా అనవసరపు విషయములను గాని సమాధాన పత్రముపై వ్రాయరాదు. అట్లు వ్రాసినచో సమాధాన పత్రము పరిశీలించకుండా ఉండటానికి దారి తీయవచ్చును.

9. సమాధానములను ప్రశ్నపత్రముపై గుర్తించరాదు. దీనిని అతిక్రమించినచో తీవ్రంగా పరిగణించబడును.

10. పరీక్ష హాల్‌ను వదిలి వెళ్లునపుడు సమాధాన పత్రమును అక్కడ ఉన్న పర్యవేక్షకునికి (Invigilator) ఇవ్వవలెను. లేనిచో క్రమశిక్షణ చర్య తీసుకొనబడును.

1. ఒక పదం రెండు సార్లు ఉచ్చరించినపుడు రెండోదాన్ని ఏమంటారు ?

(1) యడాగమం

(2) ఆమ్రేడితం

(3) నిత్యం

(4) వైకల్పికం

2. తత్సమ తద్భవాలలో ఏది ఉండదు ?

(1) సాధురేప

(2) నాదము

(3) శకటరేఫ

(4) శ్వాసము

3. తెలుగులో ఏ సమాసము ఉండదు ?

(1) తత్పురుష

(2) కర్మధారయ

(3) బహువ్రీహి

(4) అవ్యయీభావ

4. ఒక వర్ణం అధికంగా వచ్చి చేరటాన్ని ఏమంటారు ?

(1) ఆదేశం

(2) బహుళం

(3) ద్రుతం

(4) ఆగమం

5. సమాసంబునం బ్రాతాదుల తొలి యచ్చుమీది వర్ణంబులకెల్ల లోపంబు బహుళంబుగానగును - దీనికి ఉదాహరణ ఏది ?

(1) రాజాజ్ఞ

(2) ధీరురాలు

(3) ప్రాయిల్లు

(4) గుణవంతురాలు

6. 'ఒక్కచో విశేషంబులును విశేష్యంబులగు' ఈ సూత్రం ఎందులో ఉంది ?

(1) *బాలవ్యాకరణం*

(2) *ప్రౌఢవ్యాకరణం*

(3) *రమణీయం*

(4) *వ్యావహారిక వ్యాకరణం*

7. వాగ్బాణము - ఏ సంధి ?

(1) జస్త్వ సంధి

(2) విసర్గ సంధి

(3) వృద్ధి సంధి

(4) అనునాసిక సంధి

8. 'అందిమ్ము' అనేది ఏమిటి ?

(1) ఔపవిభక్తికం

(2) కృదంతం

(3) శబ్దపల్లవం

(4) తద్ధితం

**9.** ఒక మాత్రాకాలంలో ఉచ్ఛరింపబడే అక్షరాన్ని ఏమంటారు ?

(1) గురువు

(2) విసర్గ

(3) లఘువు

(4) ద్విత్వం

**10.** ఉత్పలమాల వృత్తంలో రెండో గణం ఏది ?

(1) భ గణం

(2) ర గణం

(3) న గణం

(4) త గణం

**11.** మ, స, జ, స, త, త, గ అనే గణాలున్న వృత్తం ఏది ?

(1) ఉత్పలమాల

(2) చంపకమాల

(3) మత్తేభం

(4) శార్దూలం

**12.** ఇంద్ర గణాలు ఎన్ని ?

(1) 8

(2) 6

(3) 5

(4) 7

**13.** కంద పద్యంలో ఉపయోగించే గణాలు ఏది ?

(1) భ, జ, స, నల, గగ

(2) స, భ, ర, న, మ

(3) భ, ర, న, భ, భ, ర, వ

(4) గ, గ, ర, త, మ

**14.** మత్తేభ వృత్తంలో ఎన్నో అక్షరం యతి స్థానం ?

(1) 10

(2) 14

(3) 11

(4) 13

**15.** 'తుదివర్ణంబునకు ముందు వర్ణము' ను ఏమంటారు

(1) సవర్ణము

(2) ఉపధ

(3) ఉత్తమము

(4) ఉపోత్తమము

**16.** పంచ తంత్రానికి సంగ్రహ రూపమైన గ్రంథం ఏది ?

(1) నీతిచంద్రిక

(2) నీతిసారసంగ్రహము

(3) హితోపదేశము

(4) సూక్తిముక్తావళి

**17.** భూ లట్ ఉత్తమ పురుష ఏకవచన రూపం ఏది ?

(1) భవతి

(2) భవామి

(3) భవన్ని

(4) భవథ

**18.** తత్ స్త్రీలింగం తృతీయ ఏకవచనం ఏది ?

(1) తే

(2) తయోః

(3) తయా

(4) తస్యామ్

**19.** సంస్కృతంలో 'తవైవ' ఏ సంధి ?

(1) సవర్ణ దీర్ఘ సంధి

(2) గుణ సంధి

(3) యణాదేశ సంధి

(4) వృద్ధి సంధి

**20.** స, త వర్గలకు శకార చవర్గలతో కలయిక ఏర్పడితే శకార చవర్గలు ఆదేశంగా వచ్చే సంధి ఏది ?

(1) ష్టుత్వ సంధి

(2) తుగాగమ సంధి

(3) అనునాసిక సంధి

(4) శ్చుత్వ సంధి

**21.** 'పిత్రాసమః' ఏ సమాసం ?

(1) తృతీయాతత్పురుష

(2) ప్రథమాతత్పురుష

(3) ఉపమానపూర్వపదం

(4) సప్తమీతత్పురుష

**22.** హితోపదేశములో ఎన్ని భాగాలున్నాయి ?

(1) 3

(2) 4

(3) 5

(4) 6

**23.** 'గౌరీ' శబ్దానికి తృతీయాబహువచనం ఏమిటి ?

(1) గౌరీభిః

(2) గౌరీణామ్

(3) గౌరీభ్యః

(4) గౌర్యామ్

**24.** 'మాళవికాగ్నిమిత్రము' రచయిత ఎవరు ?

(1) వ్యాసుడు

(2) కాళిదాసు

(3) పోతన

(4) శ్రీనాథుడు

**25.** కాళిదాసుకు ఏ అలంకారం అంటే ఇష్టం ?

(1) రూపకాలంకారం

(2) అతిశయోక్తి అలంకారం

(3) ఉపమాలంకారం

(4) స్వభావోక్తి అలంకారం

**26.** 'బుద్ధి మంతులకు కాలము ఎట్లు గడుచును' దీనికి సమాధానం ఏమిటి ?

(1) విద్య

(2) యోగా

(3) నిద్ర

(4) సంగీతసాధన

27. 'అభిజ్ఞాన శాకుంతలం'లో ఏ అంకానికి ప్రాధాన్యత ఉంది ?

(1) అయిదవ అంకం

(2) రెండో అంకం

(3) నాలుగో అంకం

(4) ఆరో అంకం

28. ఇక్ష్వాకు రాజుల చరిత్రను ఆధారంగా చేసుకొని రాసిన కావ్యం పేరు ఏమిటి ?

(1) *రుతుసంహారం*

(2) *మేఘసందేశం*

(3) *విక్రమోర్వశీయము*

(4) *రఘువంశం*

29. భారతం ఆధారంగా రచించిన నాటకం ఏమిటి ?

(1) *అభిజ్ఞాన శాకుంతలం*

(2) *రుగ్వేదం*

(3) *మాళవికాగ్ని మిత్రము*

(4) *కుమార సంభవం*

30. తెలుగులో తొలి కవియిత్రి ?

(1) రంగాజమ్మ

(2) ముద్దుపళని

(3) తాళ్లపాక తిమ్మక్క

(4) గంగాదేవి

31. 'వాక్యం రసాత్మకం కావ్యమ్' అన్న అలంకారికుడు ఎవరు ?

(1) ముమ్మటుడు

(2) ఆనందవర్ధనుడు

(3) విశ్వనాథుడు

(4) జగన్నాథుడు

32. 'రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యమ్' అని నిర్వచించినవారు ఎవరు ?

(1) జగన్నాథ పండితరాయలు

(2) విశ్వనాథుడు

(3) భట్టనాయకుడు

(4) మహిమభట్టు

33. *'Poetics'* అనే గ్రంథాన్ని ఎవరు రాశారు ?

(1) మాథ్యూ ఆర్నాల్డ్

(2) అరిస్టాటిల్

(3) రిచర్డ్స్

(4) లూకాస్

34. గుణ సంప్రదాయానికి ఆద్యుడు ఎవరు ?

(1) రాజశేఖరుడు

(2) భామహుడు

(3) క్షేమేంద్రుడు

(4) దండి

35. ధ్వని సిద్ధాంతాన్ని ప్రతిపాదించినాడు ఎవరు ?

(1) భరతుడు

(2) భామహుడు

(3) ఆనందవర్ధనుడు

(4) అభినవగుప్తుడు

36. 'Petry is metrical composition' అని నిర్వచించిన వారు ఎవరు ?
(1) ఆర్నాల్డ్
(2) జాన్సన్
(3) కాల్‌రిడ్జ్
(4) అరిస్టాటిల్

37. రస నిష్పత్తిని రసోత్పత్తిగా వ్యాఖ్యానించినవాడు ఎవరు ?
(1) భట్టనాయకుడు
(2) శ్రీశంకుడు
(3) అభినవగుప్తుడు
(4) భట్టలోల్లటుడు

38. కావ్యానికి ప్రాణ భూతమైనది ఏది ?
(1) శృంగారం
(2) ధ్వని
(3) భయానకం
(4) హాస్యం

39. శాంతాన్ని రసాలలో ఒకటిగా పేర్కొన్న మొదటి ఆలంకారికుడు ఎవరు ?
(1) భోజుడు
(2) భవభూతి
(3) భరతుడు
(4) భామహుడు

40. కరుణ రసానికి స్థాయీ భావం ఏమిటి ?
(1) హాసం
(2) జుగుప్స
(3) శోకం
(4) శృంగారం

41. జుగుప్స స్థాయిభావంగా ఉన్న రసం ఏది ?
(1) వీరం
(2) కరుణం
(3) శృంగారం
(4) బీభత్సం

42. రుద్రటుడు చెప్పిన రసాల సంఖ్య ఎంత ?
(1) 6
(2) 10
(3) 9
(4) 16

43. సాంఘిక విమర్శకు నిర్దిష్ట మార్గాలు సూచించిన శాస్త్రవేత్త ఎవరు ?
(1) యౌంగ్
(2) ఎఫ్.ఎల్. లూకాస్
(3) పాల్ మోర్ మోర్
(4) టైని

44. సమాహార కళ ఏది ?
(1) కవిత్వం
(2) సంగీతం
(3) నాటకం
(4) శిల్పం

45. ఔచిత్య సంప్రదాయాన్ని ప్రతిపాదించిన ఆలంకారికుడు ఎవరు ?
(1) అభినవ గుప్తుడు
(2) క్షేమేంద్రుడు
(3) భామహుడు
(4) భరతుడు

46. నాటక ప్రారంభంలో ఉండేది ఏది ?
   (1) ప్రస్తావన
   (2) కవి ప్రశంస
   (3) నాంది
   (4) విష్కంభం

47. కావ్యానికి శరీరంగా గుర్తించబడినది ఏది ?
   (1) రసం
   (2) గుణాలు
   (3) ఇతివృత్తం
   (4) అలంకారం

48. ద్రావిడ భాషల్లో తెలుగు ఏ ఉపకుటుంబానికి చెందినది ?
   (1) ఉత్తర ద్రావిడ భాషలు
   (2) దక్షిణ ద్రావిడ భాషలు
   (3) మధ్య ద్రావిడ భాషలు
   (4) తూర్పు ద్రావిడ భాషలు

49. ఆంధ్రశబ్దం మొట్ట మొదట కనబడిన గ్రంథం ఏది ?
   (1) *రామాయణం*
   (2) *భారతం*
   (3) *గాథాసప్తశతి*
   (4) *ఐతరేయ బ్రాహ్మణం*

50. తొలి తెలుగు పదం 'నాగబు' ఎక్కడ కనిపించింది ?
   (1) అమరావతీ స్థూపం
   (2) గూడూరు శాసనం
   (3) అద్దంకి శాసనం
   (4) నందంపూడి శాసనం

51. మూల ద్రావిడ భాషలో పదాది 'క' కారం 'చ' కారంగా మారడాన్ని ఏమంటారు ?
   (1) వర్ణసమీకరణం
   (2) తాలవ్యీకరణం
   (3) లోపదీర్ఘల్
   (4) వర్ణవ్యత్యయం

52. తెలుగులో తొలి శాసనం ఎక్కడ దొరికింది ?
   (1) ఎర్ర గుడిపాడు
   (2) అద్దంకి
   (3) కడప
   (4) వరంగల్

53. 'త్రాసు' అనే అన్యదేశ్యాన్ని ప్రయోగించిన కవి ఎవరు ?
   (1) నన్నయ
   (2) ఎర్రన
   (3) తిక్కన
   (4) పోతన

54. 'పావురము' ఇందులో కలిగిన మార్పు ఏమిటి ?
   (1) వర్ణలోపం
   (2) వర్ణవ్యత్యయం
   (3) వర్ణనాశం
   (4) వర్ణాగమం

55. 'అదిచెట్టు' అనేది ఏమవుతుంది ?
   (1) క్రియాసహిత వాక్యం
   (2) లఘువాక్యం
   (3) వాక్యం
   (4) క్రియారహిత వాక్యం

56. 'తెలుగు వెర్బల్ బేసెస్' గ్రంథకర్త ఎవరు ?
(1) గంటి జోగిసోమయాజి
(2) జి.ఎన్. రెడ్డి
(3) భద్రిరాజు కృష్ణ మూర్తి
(4) చేకూరి రామారావు

57. తెలుగులో తొలి గద్యకావ్యం ఏది ?
(1) *రాయవాచకం*
(2) *ఆముక్త మాల్యద*
(3) *మనుచరిత్ర*
(4) *రంగనాథ రామాయణం*

58. గ్రాంథికభాష సంరక్షణ కోసం స్థాపించిన సంస్థ పేరు ఏమిటి ?
(1) సాహిత్యవేదిక
(2) సారస్వత పరిషత్తు
(3) పరిరక్షణ పరిషత్తు
(4) ఆంధ్ర సాహిత్య పరిషత్తు

59. వ్యవహారిక భాషా ప్రచారానికి గిడుగువారు స్థాపించిన పత్రికపేరు ఏమిటి ?
(1) *ఆంధ్రపత్రిక*
(2) *తెలుగు*
(3) *భారతి*
(4) *ఆంధ్రప్రభ*

60. కళింగ దేశం ఏ భాషా మండలానికి చెందినది ?
(1) మధ్యమండలం
(2) దక్షిణ మండలం
(3) పూర్వమండలం
(4) ఉత్తర మండలం

61. గోగుల పాటి కూర్మనాథ కవి రచించిన *సింహాద్రి నారసింహ శతకం* ఏ రకానికి చెందుతుంది ?
(1) నీతి శతకం
(2) వ్యాజస్తుతి శతకం
(3) వ్యాజనింద శతకం
(4) అధిక్షేప శతకం

62. *కుమారీ శతకం* ఎవరు రచించారు ?
(1) కాసుల పురుషోత్తమ కవి
(2) కంచెర్ల గోపన్న
(3) బక్కి వేంకటనరసింహం
(4) బద్దెన

63. యక్షగానాల పై పరిశోధన చేసిన వారు ?
(1) రామరాజు
(2) జోగారావు
(3) దోణప్ప
(4) నాయని కృష్ణకుమారి

64. ప్రబంధ యుగమని ఏ కాలాన్ని అంటున్నారు ?
(1) 11వ శతాబ్దం
(2) 6 శతాబ్దం
(3) 16వ శతాబ్దం
(4) 13వ శతాబ్దం

65. ప్రబంధాల్లో ప్రసిద్ధి చెందిన గ్రంథం ఏది ?
(1) *మనుచరిత్ర*
(2) *శృంగారనైషధం*
(3) *వసుచరిత్ర*
(4) *ఆముక్తమాల్యద*

**66.** రామరాజ భూషణుడు రచించిన ప్రబంధం ఏది ?

(1) మనుచరిత్ర

(2) వసుచరిత్ర

(3) పారిజాతాపహరణము

(4) కళాపూర్ణోదయము

**67.** 'తెలుగు జానపద గేయ సాహిత్యం' రచయిత ఎవరు ?

(1) తుమాటి దొణప్ప

(2) జి.ఎన్. రెడ్డి

(3) బిరుదురాజు రామరాజు

(4) భద్రిరాజు కృష్ణ మూర్తి

**68.** తెలుగులో మొట్టమొదటి నవల ఏది ?

(1) రాజశేఖర చరిత్ర

(2) రామచంద్ర విజయం

(3) అనంతపురం చరిత్ర

(4) బ్రహ్మ వివాహం

**69.** తొలి కథాకావ్య కర్త ?

(1) కొరవి గోపరాజు

(2) జక్కన

(3) గౌరన

(4) అనంతామాత్యుడు

**70.** మొదటి తెలుగు కథానిక ఏది ?

(1) దిద్దుబాటు

(2) మెటిల్డా

(3) విష్ణు శర్మ

(4) వటీరావు

**71.** భావ కవిత్వ ధోరణిలో వెలువడిన తొలి ఖండ కావ్యం ఏది ?

(1) అనుమతి

(2) ఊర్వశి

(3) లలిత

(4) తృణకంకణం

**72.** కాల్పనిక కవుల దృష్టిలో స్త్రీ ?

(1) వాత్సల్య నిధి

(2) భోగైక స్త్రీ

(3) ప్రణయ మూర్తి

(4) మాతృ సమానురాలు

**73.** అభ్యుదయ కవిత్వ మూల విరాట్టు ఎవరు ?

(1) విశ్వనాథ

(2) శ్రీ.శ్రీ

(3) జాషువా

(4) సినారె

**74.** బాల్య వివాహాల మీద గురజాడ రచన ?

(1) కన్యక

(2) కాసులు

(3) పూర్ణమ్మ

(4) మనిషి

**75.** చిలకమర్తి వారి ప్రసిద్ధ నాటకం ఏది ?

(1) రత్నావళి

(2) గయోపాఖ్యానము

(3) వివేకదీపిక

(4) దక్షిణ గోగ్రహణం

76. రాయప్రోలు వారు ఆచార్యత్వ పదవిని నిర్వర్తించిన విశ్వవిద్యాలయం ?

(1) బనారస్

(2) కాకతీయ

(3) శ్రీ వేంకటేశ్వర

(4) ఉస్మానియా

77. విశ్వనాథవారి "కిన్నెర సాని" ఏ నదికి ఉపనది ?

(1) గోదావరి

(2) తంగభద్ర

(3) కృష్ణ

(4) కావేరి

78. బసవరాజు అప్పారావు రచించిన కవితా సంపుటం ఏది ?

(1) *ఎంకి పాటలు*

(2) *ముత్యాల సరాలు*

(3) *సెలయేటిగానం*

(4) *వైతాళికులు*

79. జంఘాల శాస్త్రి పాత్ర ఎవరు సృష్టించారు ?

(1) గురజాడ

(2) పానుగంటి

(3) చిలకమర్తి

(4) చలం

80. అత్యంత ప్రసిద్ధమైన దేవులపల్లి వారి రచన ఏది ?

(1) *కృష్ణపక్షం*

(2) *ప్రవాసం*

(3) *ఊర్వశి*

(4) *ఏకవీర*

81. పింగళి-కాటూరి రచించిన సందేశాత్మక కావ్యం ఏది ?

(1) *తొలకరి*

(2) *తృణకంకణం*

(3) *సౌందరనందం*

(4) *మల్లికాంబ*

82. పుట్టపర్తివారి బిరుదు పేరు ఏమిటి ?

(1) కవికోకిల

(2) సరస్వతీ పుత్ర

(3) కవిసామ్రాట్

(4) సాహితీ మిత్ర

83. నగ్నముని ఏ కవితా శాఖకి చెందినవాడు ?

(1) దిగంబర కవిత్వం

(2) అభ్యుదయ కవిత్వం

(3) భావ కవిత్వం

(4) స్త్రీవాద కవిత్వం

84. శ్రీశ్రీ మహాప్రస్థానం ఎవరికి అంకితమిచ్చాడు ?

(1) చలానికి

(2) ఆరుద్రకి

(3) కృష్ణశాస్త్రికి

(4) కొంపెల్ల జనార్దన రావుకి

85. పొన్నిగంటి తెలగన ఏ ఆస్థాన కవి ?

(1) పిఠాపురం

(2) బొబ్బిలి

(3) గోల్కొండ

(4) విజయనగరం

86. 'కవితా, ఓ కవితా' ఖండికలో శ్రీశ్రీ దర్శించినది ఏమిటి ?

(1) సాంఘిక విప్లవం

(2) దేశభక్తి

(3) కవితారూపం

(4) నిరుద్యోగ సమస్య

87. 'పానశాల' రచయిత ఎవరు ?

(1) కట్టమంచి రామలింగారెడ్డి

(2) దువ్వూరి రామిరెడ్డి

(3) బోయి భీమన్న

(4) బెజవాడ గోపాలరెడ్డి

88. 'కవిత్వ తత్త్వవిచారం' రచించినది ఎవరు ?

(1) కందుకూరి వీరేశలింగం

(2) గురజాడ

(3) కట్టమంచి రామలింగారెడ్డి

(4) ఆరుద్ర

89. గేయ నాటికలు రాసి ప్రదర్శన విజయం సాధించినది ఎవరు ?

(1) సి. నారాయణ రెడ్డి

(2) ఆత్రేయ

(3) ఆరుద్ర

(4) త్రిపురనేని

90. 'సుకవిజీవించు ప్రజల నాలుకల యందు' అన్నకవి ఎవరు ?

(1) కత్తిపద్మారావు

(2) జంగయ్య

(3) జాషువా

(4) బోయి భీమన్న

91. నన్నయ అనువదించిన తెలుగు భారతం ఏ ప్రక్రియకు చెందింది ?

(1) పద్యకావ్యం

(2) గద్యకావ్యం

(3) చంపూకావ్యం

(4) నాటకం

92. నన్నయ యుగానికి మరో పేరు ఏమిటి ?

(1) ప్రబంధయుగం

(2) అనువాదయుగం

(3) కావ్యయుగం

(4) దక్షిణాంధ్రయుగం

93. నన్నయ కవితా గుణాలలో మొదటిది ఏది ?

(1) ప్రసన్న కథాకవితార్థయుక్తి

(2) శైలీరమ్యత

(3) నీతిబోధ

(4) ఆలంకారికత

94. 'కవి బ్రహ్మ' బిరుదు కల మహాకవి ఎవరు ?

(1) నన్నయ

(2) తిక్కన

(3) ఎర్రన

(4) సోమన

95. ఆంధ్ర మహాభారతంలో విరాట పర్వం సంఖ్య ?

(1) 8

(2) 4

(3) 18

(4) 6

**96.** కవిత్రయ భారతంలో ఎర్రన మొదటి పద్యం ఏది ?

(1) శ్రీవాణీ గిరిజాశ్చిరాయ

(2) శ్రీ రామాస్తన మండలీ

(3) స్ఫురదరుణాంశు రాగరుచి

(4) శ్రీ కైవల్యంబు

**97.** ఎర్రన ఏ రాజు ఆస్థాన కవి ?

(1) రాజరాజనరేంద్రుడు

(2) ప్రోలయ వేమారెడ్డి

(3) ప్రౌఢ దేవరాయలు

(4) కాటయ వేమారెడ్డి

**98.** కుమార సంభవ కావ్యాన్ని రచించిన కవి ఎవరు ?

(1) సోమన

(2) పండితారాధ్యుడు

(3) నన్నెచోడుడు

(4) బసవేశ్వరుడు

**99.** శివతత్త్వసారకర్త ఎవరు ?

(1) చక్రపాణి రంగనాథుడు

(2) పాల్కురికి సోమన

(3) శివదేవయ్య

(4) పండితారాధ్యుడు

**100.** పాల్కురికి సోమన కృతులు మొత్తం ఎన్ని ?

(1) 30

(2) 24

(3) 35

(4) 26

**101.** సంవిధాన చక్రవర్తి ఎవరు ?

(1) పాల్కురికి సోమన

(2) నాచన సోమన

(3) పిడుపర్తి సోమన

(4) కొటికెలపూడి సోమన

**102.** రంగనాథ రామాయణం ఏ ఛందస్సులో ఉంది ?

(1) వృత్తాలు

(2) సీసపద్యాలు

(3) ద్విపదలు

(4) ఆటవెలది

**103.** శ్రీనాథుని తొలి కావ్యంగా దేన్ని చెప్తారు ?

(1) మరుత్తరాట్చరిత్ర

(2) పల్నాటి వీరచరిత్ర

(3) భీమ ఖండము

(4) కాశీఖండము

**104.** 'అయః పిండం' గా భావించే శ్రీనాథుని కృతి ఏది ?

(1) భీమఖండము

(2) కాశీఖండము

(3) పండితారాధ్యచరిత్ర

(4) హరవిలాసము

**105.** పోతన రచించాడని చెప్పే శతకం పేరు ఏమిటి ?

(1) నారాయణ శతకము

(2) సుమతీ శతకము

(3) సర్వేశ్వర శతకము

(4) దాశరథీ శతకము

106. 'పలికించెడు వాడు రామ భద్రుండట' – అని చెప్పింది ఎవరు ?
(1) మొల్ల
(2) తాళ్ళపాక తిమ్మక్క
(3) పోతన
(4) శ్రీనాథుడు

107. అన్నయయ్య రచించిన సంకీర్తనలు ఎన్ని ?
(1) 32,000
(2) 12,000
(3) 15,000
(4) 16,000

108. కృష్ణ దేవరాయల ఆస్థానంలోని కవులకు ఉన్న ప్రత్యేకమైన పేరు ఏమిటి ?
(1) కవిపండితులు
(2) కవి వృషభులు
(3) కవి రాజసింహాలు
(4) అష్టదిగ్గజాలు

109. అల్లసాని పెద్దనకున్న బిరుదు ఏమిటి ?
(1) కవిసార్వభౌముడు
(2) ప్రబంధ పరమేశ్వరుడు
(3) వాగను శాసనుడు
(4) ఆంధ్ర కవితా పితామహుడు

110. ఆముక్త మాల్యద కావ్యాన్ని రచించినది ఎవరు ?
(1) శ్రీకృష్ణ దేవరాయలు
(2) అల్లసాని పెద్దన
(3) ధూర్జటి
(4) రామరాజ భూషణుడు

111. నందిమల్లయ్యతోడి జంట కవి ఎవరు ?
(1) మాదయగారి మల్లన
(2) ఘంట సింగన
(3) అడిదము సూర కవి
(4) లక్ష్మణ కవి

112. 'వాణి నా రాణి' అన్న తెలుగు కవి ఎవరు ?
(1) పిల్లల మర్రి పిన వీర భద్రుడు
(2) జక్కన
(3) కొరవి గోపరాజు
(4) నంది మల్లయ

113. తంజాపూరు నాయక రాజుల్లో 'చతుర్విధ కవితా నిర్వాహక సార్వభౌమ' అనే బిరుదు ఎవరికి ఉంది ?
(1) రఘునాథ నాయకుడు
(2) అచ్చుత నాయకుడు
(3) విజయ రాఘవ నాయకుడు
(4) మన్నారు దేవుడు

114. 'ఇంటియాలి నిడిచి ఇల జారకాంతల ..... . అనే పద్యాన్ని ఎవరు చెప్పారు ?
(1) వేమన
(2) అన్నమయ్య
(3) త్యాగరాజు
(4) పోతన

115. 'వేమన బ్రాహ్మణుడు కాదు, కాపు లేక రైతు అని చెప్పిన వారు ఎవరు ?
(1) కాల్డ్‌వెల్
(2) సి.పి. బ్రౌన్
(3) థామస్ బరో
(4) కిట్టెల్

116. వేమన ఏ ఛందస్సులో పద్యాన్ని చెప్పాడు ?

(1) తేటగీతి

(2) కందము

(3) ఆటవెలది

(4) ఉత్పల మాల

117. వేమన పద్యాల్లో ఏది ఎక్కువగా కనబడుతుంది ?

(1) అద్వైతానుభూతి

(2) సుఖానుభూతి

(3) భక్తి అనుభూతి

(4) విప్లవ అనుభూతి

118. రామాయణ, మహాభారతాల్ని ఏమంటారు ?

(1) వేదాలు

(2) కావ్యాలు

(3) ప్రబంధాలు

(4) ఇతిహాసాలు

119. పురాణాల సంఖ్య ఎంత ?

(1) 12

(2) 14

(3) 18

(4) 16

120. ప్రథమాంధ్రపురాణం ఏది ?

(1) నృసింహపురాణం

(2) బ్రహ్మాండపురాణం

(3) మార్కండేయపురాణం

(4) ఆంధ్రపురాణం

121. ధ్వనుల ఆధారంగా గీసిన మాండలిక పటాలను ఏమంటారు ?

(1) ఫొనెటిక్ అట్లాస్

(2) గ్రమాటికల్ అట్లాస్

(3) వర్డ్ అట్లాస్

(4) సిమాంటిక్ అట్లాస్

122. ప్రశ్నార్థక వాక్యాలు ఎన్ని రకాలు ?

(1) నాలుగు

(2) మూడు

(3) ఆరు

(4) పది

123. 'నారదసింహాచలం' దేనికి ఉదాహరణగా చెప్తారు ?

(1) లోకనిరుక్తి

(2) అశ్లీగ్రామ్యత

(3) అర్థసామ్యత

(4) సభ్యోక్తి

124. 'ఎలుక' అనేపదం దేనివల్ల ఏర్పడింది ?

(1) వర్ణభంగం

(2) అనుచిత విభాగం

(3) వర్ణ వ్యత్యాయం

(4) వర్ణ బేధం

125. ఒక ప్రధాన వాక్యానికి కొన్ని ఉప వాక్యాలు చేర్చడం వల్ల ఏర్పడే వాక్యాల్ని ఏమంటారు ?

(1) సామాన్య వాక్యాలు

(2) సంయుక్త వాక్యాలు

(3) అగర్భిత వాక్యాలు

(4) సంశ్లిష్ట వాక్యాలు

**126.** 'తెనుంగు', 'తెలుంగు' అనే శబ్దాలు ఒక దానికొకటి ఏమవుతాయి ?

(1) పరిపూరకాలు

(2) రూపాంతరాలు

(3) భిన్నమైనవి

(4) వ్యతిరేకాలు

**127.** వ్యవహారిక భాషా ఉద్యమంలో కృషి చేసిన ఆంగ్లేయుడు ఎవరు ?

(1) మెకంజీ

(2) కేంప్ బెల్

(3) ఏట్స్

(4) సి.పి. బ్రౌన్

**128.** భాషను శాస్త్రీయంగా అధ్యయనం చేస్తే దాన్ని ఏమంటారు ?

(1) మాండలిక విజ్ఞానం

(2) భాషా శాస్త్రం

(3) వాక్య విజ్ఞానం

(4) అర్థవిపరిణామం

**129.** *'భాషా శాస్త్రోపన్యాసాలు' (Lectures on the Science of Language)* రచించిన సుప్రసిద్ధ భాషా శాస్త్రవేత్త ఎవరు ?

(1) గ్రాస్ మన్

(2) మాక్స్ ముల్లర్

(3) జాకబ్ గ్రిమ్

(4) డేనిష్

**130.** *'సంధి'* అనే గ్రంథాన్ని రచించిన భాషా శాస్త్రవేత్త ఎవరు ?

(1) చిన్నయసూరి

(2) సోమయాజి

(3) కోరాడ రామకృష్ణయ్య

(4) పి.ఎస్. సుబ్రహ్మణ్యం

**131.** 'మార్ఫో ఫొనెమిక్స్' (Morpho-Phonemics) ని తెలుగులో ఏమని అంటారు ?

(1) పదాంశం

(2) సపదాంశం

(3) సమాసాలు

(4) సంధి

**132.** శ్రోతకు ఆదేశాన్నిచ్చే వాక్యాన్ని ఏమంటారు ?

(1) విధివాక్యాలు

(2) ప్రశ్నావాక్యాలు

(3) ఆశీర్యాద్యర్థకవాక్యాలు

(4) వ్యతిరేకవాక్యాలు

**133.** భిన్న కాలాల్లో ఒక భాషలో కలిగిన మార్పుల్ని వివరించే శాస్త్రాన్ని ఏ మంటారు ?

(1) వర్ణనాత్మక భాషా శాస్త్రం

(2) చరిత్రాత్మక భాషా శాస్త్రం

(3) సమగ్ర భాషా శాస్త్రం

(4) సంపూర్ణ భాషా శాస్త్రం

**134.** 'Sheep' (షీప్) అనే పదంలో ఏ పదాంశం ఉంది ?

(1) ఆమ్రేడిత పదాంశం

(2) ఆగమపదాంశం

(3) శూన్యపదాంశం

(4) స్వతంత్ర పదాంశం

**135.** ఇ, ఈ, ఎ, ఏ లని ఏ మని అంటారు ?

(1) పశ్చిమాచ్చులు

(2) అగ్రాచ్చులు

(3) కేంద్రాచ్చులు

(4) మధ్యమాచ్చులు

136. *'లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' (Linguistic survey of India)* పుస్తకాన్ని ప్రచురించిన పండితుడు ఎవరు ?

(1) హారిస్

(2) గ్రియర్‌సన్

(3) హాకెట్

(4) పైక్

137. ప్రపంచ భాషల్ని ఎన్ని కుటుంబాలుగా విభజించారు ?

(1) 6

(2) 8

(3) 12

(4) 10

138. 'పౌరసత్వం' అనే పదం ఏ ధ్వని పరిణామం వల్ల ఏర్పడింది ?

(1) వర్ణ వ్యత్యయం

(2) వర్ణవాశం

(3) సామ్యం

(4) తాలవ్యీకరణం

139. 'చీర' అనే పదం అర్థపరిణామంలో ఏ రకానికి చెందింది ?

(1) అర్థవ్యాకోచం

(2) అర్థసంకోచం

(3) అర్థగౌరవం

(4) వక్రోక్తి

140. *'తెలుగు వాక్యం'* పై పరిశోధన ఎవరు చేశారు ?

(1) భద్రిరాజు కృష్ణమూర్తి

(2) జి.ఎన్. రెడ్డి

(3) చేకూరి రామారావు

(4) గంటి జోగి సోమయాజి

141. పదాల అర్థాలకు పరస్పర సంబంధంలో ఎలాంటి బాధ కలగక పోవడాన్ని ఏ మంటారు ?

(1) ఆకాంక్ష

(2) ఆసక్తి

(3) అవగాహన

(4) యోగ్యత

142. భరత వాక్యంలో ఏమి ఉండాలి ?

(1) రౌద్రరసం

(2) మంగళాశీస్సు

(3) రుతుగానం

(4) హాస్యరసం

143. బ్రౌన్ జాబులపై కృషి చేసి పుస్తకం ప్రచురించిన వారెవరు ?

(1) దోణప్ప

(2) ఎన్. క్ గోపి

(3) బంగోరె

(4) ఆరుద్ర

144. *'తెలుగుకవితావికాసం'* ఎవరు రచించారు ?

(1) రామమోహనరాయ్

(2) ఆర్.ఎస్. సుదర్శనం

(3) కె.వి. రమణా రెడ్డి

(4) నాయని కృష్ణకుమారి

145. అష్టాదశ వర్ణనలు ఎందులో ఉంటాయి ?

(1) ప్రబంధం

(2) కావ్యం

(3) ఇతిహాసం

(4) పురాణం

**146.** *'కథాయజ్ఞం'* ఎవరి కథలపై వెలువడిన విమర్శ గ్రంథం ?

(1) గురజాడ

(2) వాకాటి

(3) కాళీపట్నం రామారావు

(4) చాసో

**147.** *'వృత్తాంతి'* పత్రిక ఏ సంవత్సరంలో వెలువడింది ?

(1) 1931

(2) 1835

(3) 1938

(4) 1842

**148.** *'ప్రౌఢ వ్యాకరణం'* రచయిత ఎవరు ?

(1) విన్నకోట పెద్దన

(2) వడ్లమూడి గోపాలకృష్ణయ్య

(3) గిడుగు రామమూర్తి

(4) బహుజనపల్లి సీతారామాచార్యులు

**149.** *బాల వ్యాకరణానికి 'రమణీయం'* అనే వ్యాఖ్య

(1) సంపత్కుమారాచార్య

(2) దువ్వూరి వెంకటరమణ శాస్త్రి

(3) చిన్నయ సూరి

(4) గంటి జోగి సోమయాజి

**150.** 'ఇ, ఔ' అనే అక్షరాలకు ఉన్న సంజ్ఞ ఏమిటి ?

(1) వక్రతమాలు

(2) దీర్ఘాలు

(3) పరుషాలు

(4) సరళాలు

# SPACE FOR ROUGH WORK

# SPACE FOR ROUGH WORK